క్లుప్తంగా

ఓటరు చైతన్య సదస్సు

పాలకొల్లు సెంట్రల్: సమాజాన్ని అభివృద్ధి చేసుకునే ఆయుధం మన చేతుల్లోనే ఉందని అదే ఓటు అని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు శిరిగినీడి రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఓటరు చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేశారు. ప్రిన్సిపాల్ శోభారాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

అయోడిన్ పరీక్షలు

పాలకొల్లు సెంట్రల్: జాతీయ అయోడిన్ డిజార్డర్ అండ్ డెఫిషియన్సీ శాంపిల్ సర్వేలో భాగంగా విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నట్టు డాక్టర్ హెన తెలిపారు. మంగళవారం స్థానిక జీవీఎస్వీఆర్ఎం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అయోడిన్ పరీక్షలు చేశారు. విద్యార్థుల నుంచి సేకరించిన యూరిన్ శాంపిల్స్‌ను డీఎంహెచ్ఓ కార్యాలయానికి తరలిస్తామన్నారు. హెచ్ఎం రాయపూడి భవానీప్రసాద్, ఉపాధ్యాయులు ఎంపీహెచ్ఓ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వీల్ చైర్ బహూకరణ



యువకునికి వీల్ చైర్ అందించిన దృశ్యం

పాలకొల్లు సెంట్రల్: పట్టణ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగునికి వీల్ చైర్ అందజేశారు. మంగళవారం నరసాపురం మండలం కొప్పర్రు గ్రామానికి చెందిన కారిచర్ల చరణ్ అభిషేక్ దివ్యాంగ యువకునికి రూ.7 వేలుతో వీల్ చైర్ అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు, సభ్యులు పాల్గొన్నారు.

నర్సులకు సత్కారం



నర్సులను సత్కరిస్తున్న కాపు వనిత క్లబ్ సభ్యురాళ్లు

పాలకొల్లు సెంట్రల్: అమ్మాయిలను అబ్బాయిలతో సమానంగా, వివక్షత లేకుండా వారి అభిరుచులకు తగ్గట్టుగా పెంచాలని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు శిరిగినీడి రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక లయన్స్ కమ్యూనిటీ హాలులో కాపు వనిత క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నర్సులు కోలాటి మరియమ్మ, కిమిడి అనసూయ, ధనలక్ష్మి, మండెల మంగతాయారులను క్లబ్ గవర్నర్ ముచ్చర్ల సంజయ్ చేతులమీదుగా సత్కరించారు. క్లబ్ అధ్యక్షురాలు మంగెన అరుణ, సెక్రటరీ యామన విజయలక్ష్మి, డీఎన్నార్ కళాశాల ప్రిన్సిపాల్ పి శోభారాణి పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్, ప్లంబర్స్, వైండర్స్ కార్యవర్గం ఎన్నిక



అసోసియేషన్ నూతన కార్యవర్గం

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్, ప్లంబర్స్, వైండర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ముందుగా అంతర్జాతీయ ప్లంబర్స్ డే వేడుక నిర్వహించారు. గౌరవ అధ్యక్షుడిగా అంగర సత్యనారాయణ, అధ్యక్షుడిగా రంకిరెడ్డి శ్రీనివాసరావు, కార్యదర్శిగా మేకా వరప్రసాద్, కోశాధికారిగా కుక్కల నరసింహులు, ఉపాధ్యక్షులుగా గింజాల సత్యశ్రీను, నక్కా రాజు ఎన్నికయ్యారు. మాజీ అధ్యక్షుడు మిద్దే పాండురంగారావు, సంఘ సభ్యులు షేక్ హబీబుల్లా, గుబ్బల గణపతి, బాలాజీ, ఏడుకొండలు, రెడ్డిబాబు, పెద్దిరాజు, రాంబాబు, శ్రీను పాల్గొన్నారు.

అన్నిరంగాల్లోనూ ముందుండాలి

పెనుగొండ: దేశం అభివృద్ధిలో భాగంగా యువత అన్ని రంగాల్లో ముందంజ వేయాలని ఎస్వీకేపీ, కేఎస్ రాజు కళాశాల ఎంబీఏ విభాగాధిపతి కె.చిరంజీవి అన్నారు. వడలిలో జాతీయ సేవా పథకంలో భాగంగా ఎస్వీకేపీ, కేఎస్ రాజు కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరంలో ఆయన పాల్గొన్నారు.

గల్ఫ్‌లో మహిళ మృతి

మొగల్తూరు: జీవనోపాధి నిమిత్తం గల్ఫ్ దేశానికి వెళ్ళిన ఒక యువతి మృతి చెందడంతో మంగళవారం ఆమె మృతదేహాన్ని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు కృషితో స్వస్థలానికి తీసుకువచ్చారు. కేపీ పాలెం గ్రామానికి చెందిన గుబ్బల రోజాకుమారి (35) 14 నెలల క్రితం ఖతర్ దేశానికి జీవనోపాధికి వెళ్లారు. ఇటీవల ఆమె అనారోగ్యం పాలవ్వడంతో ఈ నెల 2న మృతి చెందింది. భర్త పెద్దిరాజు వ్యవసాయ పనులు చేసుకుంటుండగా కుమార్తెలు ఇద్దరు 6, 8 తరగతులు చదువుతున్నారు. ఆమె మృతి సమాచారం తెలిసి కుటుంబ సభ్యులు, బంధువులతో పాటు టీసీఎఫ్ చర్చి ఫాస్టర్ ఓగూరి బుల్లబ్బాయి చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ఖతర్‌లోని వైఎస్సార్ సీపీ కన్వీనర్ దొండపాటి శశికిరణ్‌కు విషయాన్ని తెలిపారు. ఆయన చొరవతో మృతదేహం స్వస్థలానికి చేరింది.

పేదలకు అండగా వైఎస్సార్ సీపీ



పెనుగొండ : ఇలపర్రులో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు హారతి ఇస్తున్న మహిళ



పాలకొల్లు అర్బన్ : పార్టీ కార్యాలయం వద్ద పతాకాన్ని ఎగురవేస్తున్న ఆనందప్రకాష్

- మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు
- ఘనంగా పార్టీ ఆవిర్భావం

పెనుగొండ: పేదలకు అండగా నిలిచిన ఏకైక పార్టీ వైఎస్సార్ సీపీ అని, పేదలకు సంక్షేమాన్ని అందించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కట్టుబడి ఉన్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. మంగళవారం పెనుగొండ మండలం ఇలపర్రులో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన పతాకావిష్కరణ చేసి, కేక్ కట్ చేశారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా సంక్షేమాన్ని అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. గాంధీజీ కలలగన్న గ్రామ స్వరాజ్యాన్ని సచివాలయ, వలంటీరు వ్యవస్థలను వైఎస్సార్ సీపీ పాలనలో తీసుకొచ్చారని, రాబోయే రోజుల్లో పార్టీ మరింత సంక్షేమాన్ని అందిస్తుందని వివరించారు.

వైఎస్సార్ సీపీ ప్రభంజనం సృష్టించనుంది

రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభంజనం సృష్టించనుందని శ్రీరంగనాథరాజు అన్నారు. ఎన్నిక శంఖారావం రెండో రోజు మంగళవారం గుడిపాడు, ఇలపర్రు, అబోతుల దిబ్బ, పితానివారిపాలెం, ములపర్రు, ములపర్రు శివారు పాలెంల్లో ప్రచారం చేశారు. మహిళలు ఆయనకు హారతులు పట్టారు. ఈ సందర్భంగా శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ ఓటమి భయంతో చంద్రబాబు బలంలేని జాతీయ పార్టీతో పాటు అన్ని పార్టీలతోనూ పొత్తు పెట్టుకొంటూ ఉలిక్కి పడుతున్నారని విమర్శించారు. మహిళలంతా జగన్‌కు విజయం అందించడానికి సిద్ధంగా ఉన్నట్టు చెఆప్పరు. ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా జగన్ మరోసారి ప్రభుత్వం ఏర్పాటుచేస్తారని చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీలు పూతినీడి వెంకటేశ్వరరావు, కేవీఎస్ రెడ్డి, జెడ్పీటీసీలు పోడూరి గోవర్ధన, గుంటూరు పెద్దిరాజు, కర్రి గౌరీ సుభాషిణి, మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతి, సుంకర సీతారామ్, సొసైటీ అధ్యక్షుడు వేండ్ర వెంకటేశ్వర్లు ఎంపీటీసీ పద్మనాగేశ్వరి, మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ పాలపర్తి సుబ్రహ్మణ్యం, తోలేటి శ్రీను, పులిదిండి వెంకటేశ్వరరావు, నాయకులు గుణపాటి సంజీవరావు, సాదే గోపాలం, కటికతల మోహనరావు, కొమ్ముల మధు, కార్పొరేషన్ డైరెక్టర్లు మామిడిశెట్టి కృష్ణవేణి, బొక్కా అరుణ, అందే నాగబసవన్న, మండల కన్వీనర్లు నల్లిమిలి బాబిరెడ్డి, సాకా సుబ్రమ్మణ్యం, కాసాని శ్రీను, ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేసరపల్లి రమేష్, నాయకులు కాసాని పెద్దిరాజు, దంపనబోయిన బాబూరావు, ఎన్‌రాజబాబు, పితాని బ్రదర్స్, కుర్తాకుల సుబ్రహ్మణ్యం, యాండ్ర శ్రీనులు, సర్పంచ్‌లు మద్రే రాజేశ్వరి, యర్రంశెట్టి బుజ్జి, నల్లూరి సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు, ములపర్రు అధ్యక్షుడు కలగటి సాగర్, సొసైటీ అధ్యక్షురాలు యాండ్ర మంగాదేవి, ఎన్ విజయరాజు, తవిటికి సత్యనారాయణ, బొక్కా దాసులు పాల్గొన్నారు.



యలమంచిలి : మేడపాడులో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



నరసాపురం : పార్టీ కార్యాలయంలో వైఎస్ ప్రతిమకు నివాళులర్పిస్తున్న శ్రేణులు

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం

నరసాపురం: సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావించిందని ఆపార్టీ కేంద్రపాలక మండలి సభ్యుడు, సీనియర్ నేత పీడీ రాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ అన్నారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రతిమకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్‌కట్ చేశారు. ర్యాలీగా వెళ్లి స్టీమర్ రోడ్డు జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీడీ రాజు, శ్రీవెంకటరమణ మాట్లాడుతూ దివంగత వైఎస్సార్ తరహా సువర్ణ పాలన అందించేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈ ఐదేళ్లపాటు శ్రమించారని చెప్పారు. సంక్షేమ కార్యక్రమాల అమలుతో పేదల జీవితాల్లో మార్పులు తీసుకొచ్చారని, చెప్పారు. మళ్లీ సీఎంగా జగన్‌ను గెలుపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి బర్రి శంకరం, జెడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ, పట్టణ అధ్యక్షుడు బూసరపు జయ, మండల అధ్యక్షుడు దొంగ మురళీకృష్ణ, మాజీ జెడ్పీటీసీ చాగంటి సత్యనారాయణ మాట్లాడారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కామన నాగిని, పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు కామన బుజ్జి, వైకేఎస్, పప్పుల రామారావు, చదలవాడ మెర్లిన్, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

జగనన్నతోనే సర్వతోముఖాభివృద్ధి

యలమంచిలి: దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తితో ఏర్పడిన వైఎస్సార్ సీపీ పాలనలోనే రాష్ట్రంలో సర్వతోముఖాభివృద్ధి సాధించిందని పాలకొల్లు ఏఎంసీ డైరెక్టర్, మేడపాడు సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుర్రాల వెంకట్రావు అన్నారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం మేడపాడులో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంటా శాంత కుమారి, ఎంపీటీసీ సభ్యురాలు డేగల సూర్యప్రభ, నాయకులు గంధం సత్యకీర్తి, అడబాల రామ్మోహనరావు, కుక్కల ఆంజనేయులు, కుక్కల సూరయ్య, ఉండ్రాజవరపు ఆంజనేయులు, గంధం రాజేంద్రప్రసాద్, ముద్దల వీరన్న పాల్గొన్నారు.

పేదల కోసం పుట్టిన వైఎస్సార్ సీపీ

పాలకొల్లు అర్బన్: పేదల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ఏర్పాటైందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్ అన్నారు. వైఎస్సార్ సీపీ పాలకొలు కార్యాలయం వద్ద పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఆదేశాల మేరకు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ పతాకాన్ని ఆనందప్రకాష్ ఎగురవేసి మాట్లాడారు. బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావ్ పూలే ఆశయాలకు, ఆదర్శాలకు అనుగుణంగా పార్టీని స్థాపించిన అనతికాలంలో అత్యంత మెజార్టీతో అధికారం చేపట్టిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ఎన్నికల హామీలను నూరుశాతం అమలు చేశారని చెప్పారు. ఏఎంసీ చైర్మన్ సాలా దేవి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదలకు సంక్షేమ ఫలాలు అందించారన్నారు. ఏఎంసీ పాలకవర్గాలకు చైర్మన్‌లకు రిజర్వేషన్లు అమలు చేసి ఎస్టీ మహిళకు చైర్మన్‌గా అవకాశం కల్పించిన సీఎం జగన్‌కు రుణపడి ఉంటానన్నారు. అనంతరం పాలకొల్లు గాంధీబొమ్మల సెంటర్‌లో దివంగత సీఎం వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువూరి కుమారదత్తాత్రేయవర్మ, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్ బాబు, పట్టణ, మండలాల కన్వీనర్లు చందక సత్తిబాబు, విప్పర్తి ప్రభాకరరావు, పితాని సత్యనారాయణ, ఎం మైఖేల్‌రాజు, గవర, హౌసింగ్ కార్పొరేషన్‌ల డైరెక్టర్లు బొడ్డేటి సూర్యనారాయణ, పెదపాటి పెద్దిరాజు, నాయకులు సాలా నరసయ్య, పెన్మెత్స ఏసురాజు, మద్దా చంద్రకళ, చింతపల్లి గురుప్రసాద్, ఖండవల్లి వాసు, మోర్త గిరీష్, కోరాడ శ్రీనివాసరావు, జోగి వెంకటేశ్వరరావు, నంబూరి పవన్, మామిడి బాబు, చినిమిల్లి గణపతిరావు, బొందపల్లి గిరిజ, శీలం సూరిబాబు, బండి రమేష్, కోట రత్నరాజు, గేదెల నరసింహారావు, విప్పర్తి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

తీరప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం జగన్ ఘనతే



మెట్రేవు - మొళ్లపర్రు సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న చీఫ్‌విప్ ప్రసాదరాజు



పేరుపాలెం నార్త్‌లో రోడ్డు నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న ప్రసాదరాజు

- చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరరాజు

మొగల్తూరు: కేపీపాలెం, పేరుపాలెం బీచ్‌లను అనుసందానం చేస్తూ రోడ్లు నిర్మించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మంగళవారం ఆయన మొగల్తూరు మండలం పాతపాడు గ్రామంలో రూ.27.6 లక్షలతో చేపట్టిన మంచినీటి సరఫరా పనులు, పేరుపాలెంలో రూ.28 కోట్లుతో చేపట్టే ముత్యాలపల్లి – మొళ్లపర్రు సీసీ రోడ్డు, పేరుపాలెం బీచ్‌లో రూ.4.80 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అదే గ్రామంలో మెట్రేవు నుంచి మొళ్లపర్రు వరకు రూ.8 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్డును, కేపీపాలెం సెంటర్‌లో ఫిష్ ఆంధ్రా దుకాణాన్ని, పేరుపాలెం నార్త్‌లో పంచాయతీ నిధులతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాదరాజు మాట్లాడుతూ 2020లో బీచ్ ఫెస్టివల్ నిర్వహించి కేపీపాలెం, పేరుపాలెం బీచ్‌లకు దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి పేరున నామకరణం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో గ్రేడ్ వన్ బీచ్‌గా వైజాగ్‌లోని బీమిలీ బీచ్ ప్రసిద్ధి చెందితే గ్రేడ్ టుగా పేరుపాలెం బీచ్ పేరు దక్కించుకుందని తెలిపారు. దీంతో అభివృద్ధి మరింత సులభమవుతుందని చెప్పారు. మొళ్లపర్రు నుంచి కేపీపాలెం బీచ్‌లకు చేపట్టిన డబుల్ రోడ్డులో ఒక లైన్ ఇప్పటికే పూర్తయిందని తెలిపారు. ముత్యాలపల్లి నుంచి మొళ్లపర్రు వరకు రహదారి పనులు 30 శాతం పూర్తయ్యాన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు తిరుమాని విజయలక్ష్మి, పేరుపాలెం వెంకన్న, కడలి సోంబాబు, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, ఎంపీటీసీ డీవీవీ సత్యనారాయణ, పార్టీ నాయకులు కర్రి ఏసుబాబు, అందే భుజంగరావు, కవురు సాయి, ఓసూరి విజ్జిబాబు, పోతుల రమేష్, కొల్లాబత్తుల రవి కుమార్, ఉంగరాల పాణి, కందులపాటి రాజేశ్వరరావు, మెండి వెంకట రత్నం, రేవు రాంబాబు, తన్నీడి గిరి, పత్తి రాంబాబు, మోటుపల్లి రామభాస్కరరావు, సరిపల్లి సుబ్బరాజు, కనుమూరి ఆంజనేయరాజు, అయితం చిన్ని, అల్లం చిన్నా, చినిమిల్లి చందు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎంఆర్ఎఫ్



ఇందిరకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందిస్తున్న గోపి

పాలకొల్లు అర్బన్: ఆరోగ్యశ్రీలో వైద్యం పొందలేని రోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి వరంలాంటిదని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. సబ్బేవారిపేటకు చెందిన బద్దా ఇందిర కుమారుడు శశాంక్ మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. ఇటీవల దెందులూరులో జరిగిన సిద్ధం సభలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇందిర కుమారుడు పరిస్థితి స్వయంగా చూసి మెరుగైన వైద్యం అందిస్తానని హామీ ఇచ్చి అప్పటికప్పుడు రూ.లక్ష చెక్కును అందజేశారు. అనంతరం సీఎంఓ నుంచి వచ్చిన సమాచారం మేరకు ఇందిర తన కుమారుడు శశాంక్‌ను తీసుకెళ్లి అధికారులను సంప్రదించారు. వైద్యానికి మరో రూ.3 లక్షలు సహాయం ప్రకటించారు. సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.3 లక్షల చెక్కును మంగళవారం పార్టీ కార్యాలయంలో గోపి ఇందిరకు అందజేశారు. గోపికి ఇందిర ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

పెనుమంట్ర: పెనుమంట్ర మండలం మార్టేరులో మాజీ మంత్రి, ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు, ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ బుధవారం పలు భవనాలకు ప్రారంభోత్సవాలు, సీసీ రోడ్లు, డ్రెయిన్ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారని గ్రామ సర్పంచ్ మట్టా కుమారిరాము తెలిపారు. మార్టేరు సచివాలయం–1 పరిధిలో రూ.33.06 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, జగనన్న కాలనీలో రూ.33.6 లక్షలతో నిర్మించిన సచివాలయం–2 కార్యాలయ భవనాన్ని, రూ.23 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, రూ.20 లక్షలతో నిర్మించిన హెల్త్ వెల్‌నెస్ కేంద్ర భవనాన్ని ప్రారంభిస్తారని, రూ.30 లక్షలు జెడ్పీ నిధులతో జగనన్న కాలనీకి వెళ్లే చించినాడ కాలువగట్టు మినీ బైపాస్ నిర్మాణానికి, చిన దళిత పేటలో రూ.20 లక్షలు గపడగపడకు నిధులతో నిర్మించే సీసీ రోడ్లు, డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు.


ఏనుగువానిలంకలో ఇళ్ల స్థల పట్టాల పంపిణీ



ఏనుగువానిలంకలో ఇళ్ల పట్టాలు అందిస్తున్న మాజీ సర్పంచ్ రవికుమార్

యలమంచిలి: పేదరిక నిర్మూలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఏనుగువానిలంక మాజీ సర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకుడు వినుకొండ రవికుమార్ అన్నారు. ఏనుగువానిలంక గ్రామంలో ఇళ్ల స్థలాలు వచ్చిన లబ్ధిదారులు 83 మందికి మంగళవారం ఆయన సచివాలయంలో సర్పంచ్ ఈద ప్రమీలతో కలిసి రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ చేశారు. తనకు ఓటు వేయని వారికి కూడా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది అన్నారు. అటువంటి నాయకుణ్ణి మరొకసారి గెలిపించుకోవాలని రవి కుమార్ కోరారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉల్లంపర్తి జాన్, మల్లుల కొండ, నాయకులు పాలపర్తి ఇమ్మానుయేలు, కాకుమళ్ల ఆంజనేయులు, దిడ్ల కుమార్, మల్లుల లక్ష్మణరావు, బొమ్మిడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.


రికార్డులు సక్రమంగా నిర్వహించాలి



రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

పాలకొల్లు అర్బన్: ఆన్‌లైన్ యాప్ వర్క్‌తో పాటు రిజిస్టర్లు, రికార్డులు సక్రమంగా నిర్వహించాలని జిల్లా స్టాటిస్టికల్ అధికారి విశ్వేశ్వర ప్రసాద్ సూచించారు. పాలకొల్లు మండలం చింతపర్రులో డాక్టర్ వైఎస్సార్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌లో ఎన్‌హెచ్ఎం టాస్క్‌ఫోర్సు టీం సభ్యులు వివిధ ఆరోగ్య కార్యక్రమలపై రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. జెడ్పీ ఉన్నత పాఠశాలలో 30 మంది విద్యార్థులకు, గ్రామంలో ఐదుగురు చిన్నారులకు, ఐదుగురు గర్భిణులకు రక్తహీనత పరీక్షలు చేశారు. రక్తహీనత తక్కువగా ఉన్నవారికి పోషకాహారం, ఐరన్ మాత్రలు తీసుకోవాలని సూచించారు. డీపీహెచ్ఎన్ఓ వెంకటరత్నం, ఎన్‌హెచ్ఎండీ డీపీఓ సురేష్, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, పీహెచ్ఎన్ పి.ఎలిజబెత్, హెచ్ఎం సీహెచ్ రామారావు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో పోలీస్ కవాతు



మల్లిపూడిలో ఎన్నికలపై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ కల్యాణి, ఎస్సై రవీంద్రబాబు

పెనుమంట్ర: రానున్న ఎన్నికల నేపథ్యంలో పెనుమంట్ర పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తించిన సమస్యాత్మక గ్రామాల్లో మంగళవారం సీఐఎస్ఎఫ్ బలగాలతో కవాతు నిర్వహించారు. పెనుమంట్ర ఎస్సై పాలచర్ల రవీంద్రబాబు, తహసీల్దార్ కె.లక్ష్మీకల్యాణి ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు మండలంలోని ఎస్ ఇల్లిందలపర్రు గ్రామం నుంచి మల్లిపూడి, జుత్తిగ, నత్తారామేశ్వరం, మాముడూరు, పొలమూరు గ్రామాల మీదుగా పోలీస్ స్టేషన్ వరకు కవాతు నిర్వహించారు. మల్లిపూడిలో స్థానికులకు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు.

ఆలయ కమిటీ ప్రమాణస్వీకారం



ప్రమాణస్వీకారం చేసిన పెద్దింట్లమ్మ ఆలయ కమిటీ

పెనుగొండ: పెనుగొండలో ప్రసిద్ధిగాంచిన పెద్దింట్లమ్మ ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం మంగళవారం నూతన ఆలయ మండపంలో నిర్వహించారు. చైర్మన్‌గా కట్టా నరేంద్ర కుమార్, ట్రస్టీలుగా వర్రి సన్యాసిరావు, నల్లిమిల్లి నాగేంద్ర రెడ్డి, పేట పద్మ, సాపే దమయంతి, బిక్కవోలు సింహాచలం, సూర్రెడ్డి విజయ, ఎక్స్ అఫిషియో సభ్యుడిగా వెలవలపల్లి సుబ్రహ్మణ్యంలు ప్రమాణ స్వీకారం చేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనరు నల్లిమిల్లి బాబిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ తానేటి మల్లి, పంచాయతీ సభ్యులు పూతినీడి శ్రీను, వెలగల శ్రీనివాస రెడ్డి, ఆదిరెడ్డి సన్యాసిరావు, కుడిపూడి సుబ్రహ్మణ్యం, ఎస్ఎస్ఎస్ రెడ్డి, తిక్కిరెడ్డి పవన్‌కుమార్, చిన్నం రామిరెడ్డి పాల్గొన్నారు.

నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

నరసాపురం రూరల్: రానున్న వేసవిలో నీటి ఎద్దడితలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలికి పంపించినట్లు నరసాపురం మండలస్థాయి వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కాండ్రేగుల నరసింహారావు అన్నారు. మంగళవారం నరసాపురం ఆర్బీకేలో వ్యవసాయశాఖ ఏడీ అనిల్‌కుమారి అధ్యక్షతన నిర్వహించిన మండలస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయశాఖ ఏఓ రాజశేఖర్, మత్స్యశాఖ అధికారి కె.భారతి, ఇరిగేషన్ ఏఈ మోహన్‌కృష్ణ, పశువైద్యుడు సురేంద్ర, సభ్యులు తాడి లక్ష్మణరావు, బందారు ఇస్సాకు పాల్గొన్నారు.